# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి : 12 సంచిక : 3 ఫిబ్రవరి 2023 వెల : రూ.5/-



**జర్నలిస్టు శశికాంత్ వారిషే హత్య**



**ఎబికెకు రాజా రామ్మోహన్ రాయ్ జాతీయ అవార్డు**

## బిబిసి ఆఫీసుల్లో ఐటి 'సర్వే'

# జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు: కెటిఆర్






కాకినాడలో ఫిబ్రవరి 14న జరిగిన తూర్పుగోదావరి జిల్లా ఉమ్మడి కార్యవర్గ విస్తృత సమావేశం




విశాఖ జిల్లాలో ముమ్మరంగా కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 12    ఫిబ్రవరి 2023    సంచిక: 3**

## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| జర్నలిస్టు శశికాంత్ వారిషే హత్య ............. | 4 |
| సంఘటిత పోరాటాలతో సంఘం బలోపేతం ............. | 6 |
| పత్రికా స్వేచ్ఛ, నైతిక పరిరక్షణ ప్రధానం ......................... | 7 |
| ఎబికెకు జాతీయ అవార్డు ........................ | 8 |
| ఎంపీలకు బహిరంగ లేఖ ............ | 9 |
| జర్నలిస్టుల గృహవసతి గండం గట్టెక్కేదెన్నడు? .................. | 11 |
| రాయపూర్ మార్గమే పరిష్కారం ....................... | 12 |
| టెక్ పేరుతో కార్పొరేట్‌లకు మద్దతు .......................... | 14 |
| జర్నలిస్టులపై అట్రాసిటీ కేసు చెల్లదు ......................... | 15 |
| బిబిసి ఆఫీసుల్లో ఐటి సర్వే ..................... | 16 |
| విశాఖలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు ....... | 17 |
| జర్నలిజంలో ఉండాలంటే డిగ్రీ ....... | 26 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య    ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

**డిజైనర్:**

**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P. Ph:040-27671067

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**

e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690

## ప్రభుత్వ చొరవతో గృహవసతి సాధ్యం!

ప్రభుత్వాల ప్రస్తుత పనితీరుతో జర్నలిస్టుల గృహవసతిపై రోజురోజుకు ఆశలు పెరుగుతున్నాయి. తెలుగునాట ఉన్న రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు విభిన్న వర్గాల ప్రజలను రకరకాల పథకాలతో ఆకట్టుకుంటున్నాయి. ప్రజల్లో భాగంగా ఉన్న గృహవసతి కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాయని జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారు. రెండు రాష్ట్రాల్లోని జర్నలిస్టుల సంఖ్య ఒక్కొక్క జిల్లాలో సగటున వెయ్యిమందికి మించదు. రాష్ట్ర రాజధానుల్లో మాత్రం కొంత ఎక్కువ ఉండే అవకాశం ఉంది. జర్నలిస్టులు అనేక జిల్లాల్లో, రాష్ట్ర రాజధానుల్లొ వివిధ సొసైటీలు ఏర్పాటు చేసుకున్నారు. ఏ సొసైటీలో చేరనివారు కూడా ఉన్నారు. వీరందరికీ గృహవసతి కల్పించాలంటే ప్రభుత్వం చొరవ చూపితే సాధ్యమవుతుంది. జర్నలిస్టులతో కూడిన సమావేశాన్ని ఏర్పాటుచేసి సొసైటీల నుంచి, యూనియన్ల నుంచి ప్రతినిధులను పిలవాలి. ప్రభుత్వం గృహవసతి కల్పనకు ఏర్పాటుచేసిన నియమనిబంధనలను తెలియజేసి, వారి అభిప్రాయాలను తెలుసుకుని అవసరమైన మార్పులు, చేర్పులతో నిబంధనలు ఖరారు చేయాలి. జాబితాలను సంసిద్ధం చేసే బాధ్యత వారందరితో ఏర్పాటుచేసిన కమిటీకి అప్పగించాలి. నిర్దిష్ట సమయంలోపుగా జాబితాలను ఎటువంటి వివాదాలు లేకుండా సిద్ధం చేసే బాధ్యత ఆ కమిటీ తీసుకుంటే జర్నలిస్టుల గృహవసతి సమస్య తీరుతుంది. అలాకాకుండా ఒకదానికొకటి ముడిపెడితే సమస్య రావణకాష్టంలా రగులుతూనే ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర రాజధానుల్లో, అనేక జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించి రెండు దశాబ్దాలు దాటుతోంది. ఇకపై ఈ సమస్య ఎక్కువ కాలం కొనసాగకుండా త్వరితగతిన పరిష్కారం చేస్తారనే ఆశ జర్నలిస్టుల్లో ఉంది. అందుకు రెండు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు చొరవ చూపాలి. ఆ ప్రయత్నం విజయవంతం చేసేందుకు నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ శాఖ, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎపిబిజెఎ)లు సంపూర్ణమైన సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని విజ్ఞప్తి చేస్తున్నాయి. జర్నలిస్టుల గృహవసతికి ప్రభుత్వ చొరవ తోడయితే సమస్య తక్షణం పరిష్కారమవుతుంది.




# జర్నలిస్టు శశికాంత్ వారిషే హత్య

## లాండ్ మాఫియా ఘాతుకం

*ప్రజాసమస్యలను ప్రస్తావించకూడదు. అధికార వర్గాలు చేసే తప్పులను ఎత్తిచూపరాదు. వారి అడుగులకు మడుగులొత్తే తాబేదార్ల జోలికి పోరాదు. ఈ అక్రమార్కులకు, అధికార దాహంతో అల్లలాడేవారికి ధనం సమకూర్చే ముఠాల ఆనవాళ్లు బయటపెట్టకూడదు. వ్యక్తుల కంటే వ్యవస్థకు నష్టం కలిగించే అంశాల జోలికి అసలు వెళ్లకూడదు. మానవాళికి వినాశం కలిగించే పనులకు పాల్పడి పర్యావరణానికి ముప్పు తెచ్చేవారి ఊసెత్తకూడదు. ల్యాండ్ మాఫియా, శాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు అవసరమైన ప్రతి ఒక్కటీ ఇప్పుడు వ్యాపార వస్తువే. వాటిని వ్యాపార వస్తువుగా మార్చిన వారికి చిన్న కష్టం కలిగినా నష్టం కలుగుతుందని భావించినా ప్రాణాలకు ముప్పే. ఇప్పటికే దేశంలో అనేక సంఘటనల్లో పలువురు జర్నలిస్టులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. అలాంటి మరో సంఘటనే మహారాష్ట్ర రాజాపూర్‌లో జరిగింది. ల్యాండ్ మాఫియా జర్నలిస్టు శశికాంత్‌ను తమ బండారం బయటపెట్టాడని కారుతో ఢీకొట్టి చంపేసింది. ధనార్జన ప్రధానమనుకునేవారికి ప్రజా సమస్యలు, ప్రాణం విలువ గడ్డిపోచ మించి విలువ చేయవని భావిస్తున్నారెందుకు ఇది మరో ఉదాహరణ.*

మహారాష్ట్రలోని స్థానిక వార్తాపత్రిక 'మహానాగ్రి టైమ్స్'లో పనిచేస్తున్న రాజాపూర్ విలేకరి శశికాంత్ వారిషే **(48)**ను రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న ల్యాండ్ డీలర్ పండరీనాథ్ అంబర్కార్ ఫిబ్రవరి **6**వ తేదీ కారుతో ఢీకొనడం వల్ల తీవ్రగాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన అనంతరం **7**వ తేదీ ఉదయం మరణించారు. రిఫైనరీ ప్రాజెక్టు కోసం చేపడుతున్న భూసేకరణ, నిర్వాసితులు చేస్తున్న ఆందోళనలకు సంబంధించిన వార్తలు రాసిన కారణంగానే ఈ హత్య జరిగి ఉంటుందని భావిస్తున్నారు. మహానాగ్రి పత్రికలో ప్రధాని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రులతో ఉన్న పండరినాథ్ అంబర్కార్ ఫోటోలను ప్రధాన శీర్షికగా ప్రచురించారు. ఆ తరువాతి రోజే ఈ సంఘటన చోటుచేసుకుంది.

రాజాపూర్ హైవే దగ్గర స్థానిక ల్యాండ్ డీలర్ పండరీనాథ్ అంబర్కార్ నడుపుతున్న కారుతో ఢీకొట్టడంతో జర్నలిస్టు శశికాంత్ వారిషే తీవ్రంగా గాయపడ్డారని ప్రత్యక్ష సాక్షులు ఇచ్చిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. శశికాంత్ తన ద్విచక్రవాహనంలో ఆ దారి వెంట వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆయన ద్విచక్రవాహనం కారు చక్రాల కింద నలిగిపోయిన చిత్రాలు ప్రమాద వివరాలను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. దానికి తోడు ల్యాండ్ డీలర్ పండరీనాథ్‌పై భూకబ్జా, బెదిరింపులకు సంబంధించిన కేసులున్నాయి. వాటికి




సంబంధించిన కథనాల ప్రచురణ కారణంగా ఈ హత్య జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. రత్నగిరి జిల్లాలోని రాజాపూర్ తాలూకాలోని ఎకో-సెన్సిటివ్ జోన్‌లో రత్నగిరి రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్ లిమిటెడ్ స్థలంపై నిర్వాసితులు భారీ ఉల్లంఘనలు జరిగాయని ఆందోళనలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును రద్దు చేసినప్పటికీ, కేవలం **20** కిలోమీటర్ల దూరంలో ఉన్న బార్సు-సోల్గావ్ గ్రామాలకు మార్చారు. పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా స్థానిక నివాసితులు స్వరం పెంచుతూనే ఉన్నారు. మెగా-కోట్ల రిఫైనరీ కారణంగా కాలుష్యం గురించి తీవ్ర భయాందోళనలను వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శశికాంత్ హత్య జరిగినట్టు అనుమానిస్తున్నారు. ఈ మృతిపై రాష్ట్రంలోని జర్నలిస్టులు, ప్రజాస్వామ్యవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే శశికాంత్ వారిషే హత్యపై పోలీసులు త్వరితగతిన, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని కోరుతున్నారు. శశికాంత్ వారిషే హత్యలో నిందితులు పండరినాథ్ అంబర్కార్ తదితరులన పోలీసులు విచారించి నేరస్తులకు కఠిన శిక్ష విధించేట్టు చూడాలని డిమాండ్ చేస్తున్నారు. దర్యాప్తును రాజకీయంగా ప్రభావితం చేసే ప్రయత్నం జరగకుండా చూడాలి. మరణించిన జర్నలిస్ట్ శశికాంత్ వారిషే కుటుంబానికి మహారాష్ట్ర ప్రభుత్వం తగిన పరిహారం ప్రకటించాలి. అధికారులు శశికాంత్ వారిషే కుటుంబ సభ్యుల భద్రతకు వీలుగా రక్షణ కల్పించాలి. కొంకణ్ పర్యావరణ వ్యవస్థకు అపాయం కలిగించే కాలుష్య పరిశ్రమలను ఏర్పాటు చేయడం లేదా అనుమతించడం నుండి ప్రభుత్వం విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# సంఘటిత పోరాటాలతో సంఘం బలోపేతం

## తూర్పుగోదావరి జిల్లా కమిటీ పిలుపు

ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చివరి సమావేశం కాకినాడ యుటిఎఫ్ భవనంలో ఫిబ్రవరి 14వ తేదీ జిల్లా అధ్యక్షులు అలుమల్లు ఏలియా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంఘటిత పోరాటాలను నిర్వహించడంతో పాటు కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశానికి ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాతాడ నవీన్ రాజ్, రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి షేక్ సలీం, హరిబాబు తదితరులు హాజరై వేదికనులంకరించారు. ఈ సందర్భంగా నవీన్ రాజ్, ఏలియా, సలీం మాట్లాడుతూ కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత జిల్లాలో నియోజకవర్గ కమిటీలు ఏర్పాటు చేయాలని, ఏపీడబ్ల్యూజేఎఫ్ కార్యక్రమాలు చేపట్టాలని ఏపీడబ్ల్యుజేఎఫ్‌కు పూర్వ వైభవం తెచ్చే విధంగా ప్రతి ఒక్క సభ్యులు కృషి చేయాలన్నారు. కాకినాడ జిల్లా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా, రంపచోడవరం జిల్లా నూతన కమిటీలను ఏర్పాటు చేయవలసి ఉందని, కమిటీల నియామకం చేసిన తర్వాత సభ్యత్వాల నమోదుపై మరల దృష్టిపెట్టాలని, అని జిల్లాల కమిటీలు, సభ్యత్వాలు పూర్తయిన తర్వాత రాష్ట్ర మహాసభ పెట్టడం జరుగుతుందన్నారు. కరోనా తర్వాత అంతంతగా కార్యక్రమాలు చేయలేకపోవడం వలన సభ్యులలో అసహనం వ్యక్తం అయినప్పటికీ మంచి కార్యక్రమాలు చేపట్టాలని అందరూ కలిసి ఒకే మాటపై వెళ్లాలని నవీన్ రాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కాకినాడ నుండి గోపీనాథ్, శ్రీనివాస్, త్రినాథ్, మదన్, హుసేన్, నందు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా నుండి బాబి, మల్లేశ్వరరావు తదితరులు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛ, నైతిక పరిరక్షణ ప్రధానం

భారతదేశంలో మీడియా స్వేచ్ఛపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో జర్నలిజం, లింగ సమానత్వం సామాజిక న్యాయం కోరుతూ పత్రికా స్వేచ్ఛ, నైతికత కోసం జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలు ప్రజలు నిలబడాలని నెట్‌వర్క్ ఆఫ్ ఉమెన్ ఇన్ మీడియా, ఇండియా (ఎన్‌డబ్ల్యుఎంఐ) పిలుపునిచ్చింది. పాట్నాలో జరిగిన 17వ జాతీయ సమావేశం ఈ మేరకు అనేక నిర్ణయాలు చేసింది.

ఎన్‌డబ్ల్యుఎంఐ సమావేశం "మీడియా, లింగవివక్ష, సామాజిక న్యాయం: సమాన సమాజం వైపు'' దృష్టి సారించి చర్చించింది. కాశ్మీర్ నుండి కేరళ వరకు, నాగాలాండ్, అస్సాం నుండి ఒరిస్సా మహారాష్ట్ర వరకు 20 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వంద మందికి పైగా మీడియా మహిళలు బహుళ భాషలలో పనిచేస్తున్నవారు ఈ సమావేశంలో భాగం పంచుకున్నారు, పాట్నాలో 2023 జనవరి 27-29 మధ్య జరిగిన ఈ సమావేశం భావ ప్రకటనా స్వేచ్ఛ, సవాళ్లు సమస్యల గురించి సవివరంగా చర్చించింది. స్థానిక, ప్రాంతీయ మీడియాకు అవకాశాలు, లింగ, కుల, వైకల్యం మొదలైన వాటి ఆధారంగా మీడియాలో అట్టడుగున ఉంచడం, మినహాయించడం, ఆన్‌లైన్ దుర్వినియోగం, డిజిటల్ భద్రతల గురించి సమావేశంలో పాల్గొన్నవారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## ఎన్‌డబ్ల్యుఎంఐ పిలుపు

"సామాజిక న్యాయం, బీహార్ మోడల్‌తో ప్రయోగాలు'' అనే అంశంపై ఒక ప్రత్యేక సమావేశం జరిగింది. మద్యపాన నిషేధ ప్రభావం, కార్యక్రమాల హేతుబద్ధత, ప్రత్యేక శ్రద్ధతో "వెనుకబడిన''గా వర్గీకరించబడిన రాష్ట్రంలోని చారిత్రక, ప్రస్తుత పాలనా విధానాలు, మహిళలకు రిజర్వేషన్లు ఇతర సౌకర్యాలు, కొనసాగుతున్న కుల గణన మొదలైనవి చర్చలో భాగమయ్యాయి.

బీహార్ సామాజిక న్యాయం కోసం చారిత్రాత్మక పోరాటాలకు వేదికగా ఉంది, ఇందులో మహిళలు, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన వారు, మీడియా స్వేచ్ఛ కోసం చురుకైన పాత్ర పోషించారు, 1982 బీహార్ ప్రెస్ బిల్లుకు వ్యతిరేకంగా విజయవంతమైన నిరసనలు అందుకు నిదర్శనం.


21వ శతాబ్దంలో పితృస్వామ్యం, కులం, తరగతి, తెగ, మతం, వైకల్యం ఇతర కారణాల కారణంగా ప్రజాస్వామ్యం లుప్తమైందని, ఫలితంగానే బీహార్‌లో నేటికీ మీడియాలో చాలా తక్కువ సంఖ్యలో మహిళలు మాత్రమే పనిచేస్తున్నారని ఎన్‌డబ్ల్యుఎంఐ 2023 జనవరి 30వ తేదీ విడుదల చేసిన తన ప్రకటనలో నిరాశ వ్యక్తం చేసింది. ఈ ధోరణి ఎంతమాత్రం సహించరానిదని పేర్కొంది.

అంతేకాకుండా, మహిళా జర్నలిస్టులపై ఆన్‌లైన్ హింస, వారికి న్యాయాన్ని నిరాకరిస్తున్న "శిక్షారహిత వైఖరి", అనేక న్యూస్‌రూమ్‌లలో "విషపూరిత'' పని వాతావరణం, కార్యాలయంలో లైంగిక వేధింపులు భారతదేశంలో జర్నలిస్టుల ప్రబలమైన భద్రత, అసంఘటితమైన కాంట్రాక్టు పద్ధతులు కారణంగా పేర్కొంది. ఇది వారి జీవనోపాధికి సంబంధించిన ప్రాథమిక హక్కుతో సహా మహిళా మీడియా నిపుణుల మానవ హక్కులపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. "మహిళా జర్నలిస్టులు ఉపాధిని పొందడం, వేతనాలలో అసమానత వంటి సవాలును ఎదుర్కొంటూనే ఉన్నారు, అయితే మీడియాలో నాయకత్వ స్థానాలు ఇప్పటికీ వారికి నిరాకరిస్తున్నారని'' అని ఆ ప్రకటన పేర్కొంది.

'పెరిగిన నిఘా', సోషల్ మీడియా పోస్ట్‌లను తరచుగా ఉపసంహరించుకోవడం మీడియాను "కండబలంతో భయపెట్టడం", "కొత్త పద్ధతుల్లో సెన్సార్‌షిప్'' అమలు చేస్తున్న ప్రయత్నాల పట్ల ఎన్‌డబ్ల్యుఎంఐ ఆందోళన వ్యక్తం చేసింది. సంఘం బలోపేతం కావడానికి ఈ జాతీయ సమావేశం తప్పక తోడ్పడుతుందనే ఆశాభావాన్ని పాట్నా ఆర్యభట్ట నాలెడ్జ్ విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ సమావేశం ప్రకటించింది.

ఈ సమావేశం మీడియా స్వేచ్ఛ,

# ఎ.బి.కె. ప్రసాద్‌కు జాతీయ అవార్డు



జర్నలిజం రంగంలో అత్యుత్తమమైన సేవలు అందించినందుకు ప్రతిష్ఠాత్మకమైన రాజా రామ మోహన్ రాయ్ అవార్డుకు డాక్టర్ ఏబికె ప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఏబికె గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ అన్నే భవానీ కోటేశ్వర ప్రసాద్ పాత్రికేయ రంగంలో 75 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగి యున్నారు. ఆధ్ర ప్రదేశ్ నుంచి వెలువడిన ప్రధాన పత్రికలకు సంపాదకులుగా పనిచేసిన అరుదైన గౌరవం వీరికి దక్కింది. 2004-2009 వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షులుగా కూడా శ్రీ ఏబికె పనిచేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ శ్రీమతి జస్టిస్ రంజనా ప్రకాష్ దేశాయ్ నేతృత్వం లోని కమిటి ఈ అవార్డు ను ప్రకటించింది. ఫిబ్రవరి 28 న డిప్యూటీ స్పీకర్ హాల్, కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా, రఫీ మార్గ్, న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానోత్సవం జరుగుతుంది.

## పార్లమెంటులోకి జర్నలిస్టుల ప్రవేశాన్ని పునరుద్ధరించాలి

### ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా వినతి

పార్లమెంటులోకి విలేకరుల ప్రవేశాన్ని పునరుద్ధరించాలని రాజ్యసభ చైర్మన్, లోక్‌సభ స్పీకర్‌లకు లేఖల ద్వారా ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా విజ్ఞప్తి చేసింది. కొవిడ్ సమయంలో ఏర్పాటుచేసిన పలు నిబంధనలను తొలిగించాలని పేర్కొంది. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లోకి జర్నలిస్టుల ప్రవేశాన్ని నిలివివేశారని , మూడేళ్లుగా ప్రెస్ అడ్వైజర్ కమిటీని ఏర్పాటుచేయలేదని లోక్‌సభ స్పీకర్‌కు రాసిన లేఖలో గుర్తు చేసింది. దేశంలో వాక్సినేషన్ పూర్తయిన ఈ సమయంలోనూ కొవిడ్ నిబంధనలను అమలు చేయడం జవాబు లేని ప్రశ్నగానే ఉందని రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధన్‌ఖడ్‌కు రాసిన లేఖలో పేర్కొంది.

## పత్రికా స్వేచ్ఛ, నైతిక పరిరక్షణ ప్రధానం

(7వ పేజీ తరువాయి)

మీడియా ఉద్యోగుల హక్కులను సమర్థించడం, తమ హక్కులను పొందేందుకు బాధ్యతయుత కార్యక్రమాలను నిబద్ధతతో కొనసాగించాలని ఎన్‌డబ్ల్యుఎంఐ పునరుద్ఘాటించింది.

జర్నలిస్టులపై ప్రేరేపిత కేసులు, జైలు శిక్షలు కొనసాగుతున్నాయని పేర్కొంటూ, ఎన్‌డబ్ల్యుఎంఐకి అది ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. నకిలీ వార్తలపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మధ్యవర్తి మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ 2021కు చేసిన సవరణలు, బిబిసి డాక్యుమెంటరీని నిరోధించడం, జర్నలిస్టుల వార్తల వనరులను రక్షించే హక్కుపై చట్టపరమైన దాడులను సమావేశం విమర్శనాత్మకంగా ప్రస్తావించినట్లు పేర్కొంది. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లులో జర్నలిస్టుల కోసం ఉన్న రక్షణలను తొలిగించడం సరైందికాదని అభిప్రాయపడింది.

# ఎంపీలు, రాజకీయ పార్టీల నేతలకు బహిరంగ లేఖ...
# పత్రికా స్వేచ్ఛ కోసం ఒక చార్టర్ కావాలి జర్నలిస్టుల గౌరవం కాపాడాలి

ప్రియమైన సర్/మేడమ్,

వైవిధ్యమైన, స్వేచ్ఛ, స్వతంత్ర బహుళత్వ మీడియాను ప్రోత్సహించడానికి వీలుగా పత్రికా స్వేచ్ఛను కాపాడతామని హామీ ఇస్తూ తమ ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని అన్ని రాజకీయ పక్షాల పార్లమెంటు సభ్యులను నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఎ.జె), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (డి.యు.జె) కోరుతూ అన్ని రాజకీయ పక్షాలకు, పార్లమెంటు సభ్యులకు బహిరంగలేఖ రాసింది.

గత దశాబ్దకాలంగా భారతదేశంలో జర్నలిస్టులపై దాడులు పెద్దఎత్తున జరుగుతున్నాయని ప్రపంచ పత్రికాస్వేచ్ఛ సూచిక తెలియజేసిన నేపథ్యంలో, మీడియాలో పని పరిస్థితులు చాలా అధ్వాన్నంగా మారిన స్థితిలో తక్షణ ఉపశమన చర్యలు అవసరం. ఉద్యోగ రక్షణ కరవు కావడంలో అనేకమంది జర్నలిస్టులు ఫ్రీలాన్సర్‌గా మారుతున్న స్థితి నెలకొంది. జర్నలిస్టులుగా పనిచేస్తున్నవారు తమ మీడియా యాజమాన్యాలకు కట్టుబానిసలుగా పనిచేస్తామని బలవంతంగా కాంట్రాక్టులపై సంతకాలు చేయాల్సిన స్థితి ఏర్పడింది. పత్రికాస్వేచ్ఛను అపహాస్యం పాల్జేస్తూ కేంద్ర ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్నాయి. మీడియా కార్పొరేటీకరణతో "ఇస్తే తాయిలం లేకుంటే తన్నులు" పద్ధతి కారణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఇండిపెండెంట్ మీడియాలన్నీ అప్రకటిత అత్యయికస్థితిని ఎదుర్కొంటున్నాయి. విస్తృతంగా ప్రకటనలివ్వడం ద్వారా ప్రభుత్వం మీడియాను కొంటున్నది. దీంతో ప్రజాస్వామ్యం తీవ్రప్రమాదంలో పడింది.

మీడియా ఏకస్వామ్యంతో పాటు విభిన్న మీడియా సంస్థలో నెలకొన్న వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటుచేయాల్సిన అవసరమున్నదని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఎ.జె) అధ్యక్షులు ఎస్.కె.పాండే, సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (డి.యు.జె) ప్రధానకార్యదర్శి సుజాత మథోక్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు ఉమ్మడిగా చేసిన ఒక ప్రకటనలో పిలుపిచ్చారు. మొదటి ప్రెస్ కమిషన్ సిఫారసుల మేరకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటైంది. రెండో ప్రెస్ కమిషన్ వచ్చి 60 యేళ్లయినా, మీడియా చట్రంలో అనేక మార్పులు చోటు చేసుకున్నప్పటికీ ఏ ఫలితం లేదు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మీడియాను గుప్పిట్లో పెట్టుకున్న మార్కెట్ శక్తులు ఎంత బలమైనవని డప్పు కొట్టుకున్నా ఆటవిక న్యాయం అమలు జరిగేందుకు వీల్లేదు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రథమ ప్రధానిగా ఉన్న సమయంలో జర్నలిస్టు ఉద్యమ పితామహుడు, పేరుగాంచిన జర్నలిస్టు మానికొండ చలపతిరావు అభ్యర్థన మేరకు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955, వేతన చెల్లింపుల చట్టం 1958 అమల్లోకి వచ్చాయి. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ఉన్న చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్‌లు తీసుకువచ్చింది. ఫలితంగా జర్నలిస్టుల స్థితిగతులు మరింతగా దిగజారతాయి. ఈ కోడ్‌ల కారణంగా మీడియాలో పనిచేసే జర్నలిస్టులు, ఇతర సిబ్బందితో పాటు మొత్తం కార్మికవర్గ హక్కులు, సదుపాయాలు హరించబడతాయి. సాధారణ పౌరుని 'పనిని, జీవన సౌలభ్యాన్ని' పట్టించుకోకుండా 'సులువుగా వ్యాపారం' చేసుకునేందుకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారు.

మా డిమాండ్లు:

1. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా కోసం ఉమ్మడి మీడియా కౌన్సిల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలి.
2. మొదటి, రెండవ ప్రెస్ కమిషన్ పనిచేసిన రీతిలో మొత్తం మీడియా పరిస్థితిని అధ్యయనం చేయడానికి మీడియా

కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. ప్రపంచీకరణ కారణంగా మీడియాలో వచ్చిన సమూలమైన మార్పులు, మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల దయనీయమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వాటి నివారకు తగిన సిఫారసులను ఈ కమిషన్ చేయాలి.

3. క్రాస్-మీడియా యాజమాన్యంపై బాధ్యతాయుతమైన తనిఖీలు అవసరం.

4. జాతీయ భాష అభివృద్ధికి వీలుగా జాతీయస్థాయిలో వార్తాపత్రిక, వార్తా కథనాల రూపకల్పనకు వీలుగా ఫీచర్ ఏజన్సీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి.

5. 2014 ఫిబ్రవరి 7న సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ప్రకారం చివరి వేజ్ బోర్డు సిఫార్సులను అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న కేసులను దృష్టిలో ఉంచుకుని కాలపరిమితితో కూడిన ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలి.

6. జర్నలిస్టులకు సరైన రిస్క్ ఇన్సూరెన్స్ రక్షణతో పాటు పెన్షన్ స్కీమ్ అమలుచేయాలి.

7. సకాలంలో జీతాలు పొందలేకపోతున్నవారు, రిటైరైనవారికి, రిట్రెంచ్ చేసినవారికి చెల్లించాల్సిన గ్రాట్యూటీ, ఇతర బకాయిలు చెల్లించలేని స్థితిలో ఉన్న ప్రధాన జాతీయ వార్తా సంస్థ యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా నిలదొక్కుకునేందుకు వీలుగా ఒక సంవత్సరం ప్యాకేజీని ఇవ్వాలి. ఒకప్పుడు స్వావలంబన కలిగి ఉన్నా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మరో ప్రధాన జాతీయ వార్తాసంస్థ పిటిఐ పట్ల వివక్ష చూపే ప్రయత్నాలు సాగుతున్నాయి. యుఎన్ఐ ఉర్దూ వార్తా సంస్థ తన మనుగడ కొనసాగిస్తూ 200 యేళ్ల ఉర్దూ ప్రెస్ ఉత్సవాలకు సిద్ధమవుతున్నది.

8. 2021 ఐటి నిబంధనలకు చేసిన సవరణలతో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోతో పాటు కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, వివిధ విభాగాలు అభ్యంతరం తెలియజేసే వార్తలపై సోషల్ మీడియా కంపెనీలపై చర్యలు తీసుకునే అధికారాలను కల్పించారు. చిన్న స్వతంత్ర, డిజిటల్ మీడియా సంస్థలపై సెన్సార్ అమలు చేయడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి. వార్తలు, వీక్షణలను నియంత్రించడానికి తీసుకువస్తున్న ప్రెస్ అండ్ పీరియాడికల్స్ బిల్లు, 2022 ముసాయిదా బిల్లును తప్పనిసరిగా సమీక్షించాలి.

9. 2012 నుండి 2022 జూలై వరకు 665 షట్‌డౌన్‌లతో ఇంటర్నెట్ నిషేధాన్ని విధించిన భారతదేశ రికార్డు ప్రపంచంలోనే అత్యంత చెత్తగా ఉంది. ఈ షట్‌డౌన్‌ల వల్ల జర్నలిస్టులు తమ వార్తా నివేదికలను, ఫోటోలను పంపలేక తమ పనికి తీవ్ర అటంకం కలిగింది. అల్లర్ల మొదలు పరీక్షల మోసాల వంటి సందర్భాల్లో ఈ షట్‌డౌన్‌లు విధించారు. ఇటువంటి చట్ట దుర్వినియోగాన్ని నిలువరించేందుకు వీలుగా తగిన నిబంధనలు, మార్గదర్శకాలను రూపొందించాలి.

10. దేశద్రోహం, పరువు నష్టం, యుఎపిఎ వంటి చట్టాలు ఏకపక్షంగా జర్నలిస్టులను అరెస్టు చేయడానికి, విచారణ పేరిట ప్రాసిక్యూట్ చేసేందుకు దుర్వినియోగం చేశారు. ట్వీట్లు చేసినందుకు, ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టినందుకు కేసులు పెట్టారు. ఈ చట్టాలు దుర్వినియోగం కాకుండా నిరోధించేందుకు వాటిని సమీక్షించి రద్దు చేయాలి.

11. ఏకపక్ష అరెస్టులు, హానికరమైన ప్రాసిక్యూషన్ నుండి జర్నలిస్టులను రక్షించడానికి ఒక చట్టం అవసరం.

12. అదే విధంగా మజీతియా సిఫారసుల అమలు కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు తక్షణం అవసరం. గడువు ముగిసి చాలాకాలమైనందున జర్నలిస్టులకు కనీసం మధ్యంతర ఉపశమనం అవసరం.

మీరు మా డిమాండ్లను పరిగణలోకి తీసుకుంటారని, వాటిపై స్పందిస్తారని మేము హృదయపూర్వకంగా ఆశిస్తున్నాం నేడు జర్నలిజం, స్వతంత్ర జర్నలిజం, ముఖ్యంగా మునుపెన్నడూ లేని విధంగా భయానికి, గాయాలకు లోనైంది.

భవదీయులు

| | | | |
|---|---|---|---|
| ఎస్ కె పాండే, | ఎన్ కొండయ్య | సుజాత మధోక్ | జి. ఆంజనేయులు |
| అధ్యక్షుడు, ఎన్.ఎ.జె | సెక్రటరీ జనరల్, ఎన్.ఎ.జె | జాయింట్ సెక్రటరీ | ప్రధాన కార్యదర్శి, ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్ |

# జర్నలిస్టుల గృహవసతి గండం గట్టెక్కేదెన్నడు?

రెండు తెలుగు రాష్ట్రాల్లోన జర్నలిస్టుల మదిలో ఈరోజు పెద్ద సమస్యగా మెదులుతున్న అంశం ప్రభుత్వం నుంచి ఇళ్ళస్థలాలు పొందడం. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్ననాటి నుంచి ఇది తెగని సమస్యగానే ఉంది. జర్నలిస్టులు రాష్ట్ర రాజధానిలో సొసైటీ ద్వారా ఇళ్లస్థలాలు మూడుసార్లు పొందారు. వివిధ జిల్లాల్లో సొసైటీల ద్వారా, ఆయా జిల్లా కలెక్టర్లు ఉదారంగా వ్యవహరించిన చోట్ల ప్రభుత్వ పథకాల్లో జర్నలిస్టుల గృహవసతికి కొంత వెసులుబాటు కలిగింది. ఇంతజరిగినప్పటికీ తెలుగునాట ఇప్పటికీ చాలామంది జర్నలిస్టులు గృహవసతి లేకుండా మిగిలిపోయారు. జర్నలిస్టుల గృహవసతి కోసం ప్రభుత్వం ఒక నిర్దిష్ట విధానాన్ని అనుసరించడం అవసరమని జర్నలిస్ట సంఘాలు చాలాకాలంగా ఘోషిస్తున్నాయి. కానీ స్థానికంగా ఉన్న పరిస్థితిని బట్టి, నాయకుల కటాక్షం మేరకు జర్నలిస్టుల గృహవసతి ఆధారపడింది.

గృహవసతి సామాన్యులకు తీరని కోర్కెగా మారిన తరుణంలో వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాజకీయనాయకులు, న్యాయమూర్తులు, ఐఎఎస్ అధికారులతో పాటు జర్నలిస్టులను చేర్చి ఒక ఉత్తర్వు తెచ్చారు. దాని ఆధారంగా జర్నలిస్టులకు హైదరాబాద్‌లో రెండుచోట్ల 70 ఎకరాల స్థలం కేటాయించారు. కానీ ప్రభుత్వ ఉత్తర్వులు కోర్టు కేసులో సవాలు చేయడంతో దాదాపు రెండు దశాబ్దాలుగా ఎటూతేలకుండా ఉంది. ఇటీవల సుప్రీంకోర్టు ఆ సొసైటీకి స్థలం కేటాయించవద్దని ప్రభుత్వాన్ని కోరింది. కానీ ఇప్పటివరకు ఏమీ తేలలేదు.

మరోపక్క ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, హిందూపురం తదితర ప్రాంతాల్లో అదేసమయంలో జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కోసం స్థలాలు కేటాయించారు. రాష్ట్ర రాజధానిలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో 30 ఎకరాల స్థలం కేటాయించి ఆ జీవో రద్దు చేశారు. వారికి హేపీహోమ్స్‌తో రాయితీతో ఇళ్ళ కేటాయిస్తామని ప్రకటించించారు. వివిధ జిల్లాల్లో టిట్కో పేరిట 1900 మందికి ఇళఉ్ళ కేటాయించారు. కానీ తెలుగుదేశం తిరిగి అధికారంలోకి రాకపోవడంతో జర్నలిస్టుల ఆశలన్నీ పేమేడలుగా కూలిపోయాయిు. అన్నింటినీ మించి రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు అన్ని జిల్లాల్లో జర్నలిస్టుల ఇళ్ళస్థలాల కేటాయింపు సమస్య పెండింగ్‌లోనే ఉంది.

తెలుగునాట నిరుపేదలు మొదలు సొసైటీలు, పరిశ్రమల పేరిట విభిన్న వర్గాలు పెద్దఎత్తున గృహవసతి లేదా పారిశ్రామికాభివృద్ధి, విద్యాభివృద్ధి పేరిట పెద్దఎత్తున స్థలాలు పొందుతున్నారు. కానీ జర్నలిస్టుల విషయం వచ్చేసరికి అందని మానివండులానే మిగిలిపోయింది. అనేక విమర్శలకు లోనవుతోంది. జర్నలిస్టులు అనగానే నకిలీ, బోగస్, బ్లాక్‌మెయిలర్లు, ఇంతమంది ఎక్కడి నుంచి వచ్చారు అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. మొత్తం రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వం గుర్తించిన జర్నలిస్టులు 30 నుండి 35వేల మంది ఉన్నారు. వీరుకాక జర్నలిస్టులుగా చిన్న చితకా పత్రికల్లో చేసేవారు, సుదీర్ఘకాలం జర్నలిస్టులుగా పనిచేసి వృద్ధాప్యంతో ఉన్నవారు ఉంటే మరో ఐదు వేల మంది వరకు ఉండే అవకాశం ఉంది. తెలంగాణలో 33 జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లో 26 జిల్లాలు ఉన్నాయి. అంటే సగటున జిల్లాకు వెయ్యిమంది కూడా ఉండరు. రాష్ట్ర రాజధానుల్లో ఆ సంఖ్య కొంత ఎక్కువ ఉండవచ్చు.

ప్రజలకు సమాచార అందించే గురుతరమన బాధ్యత నిర్వరిస్తూ ప్రభుత్వ కార్యకలాపాలను ఎప్పంకప్పుకు ప్రజలకు చేరవేస్తూ జర్నలిస్టులు వారధిలా పనిచేస్తున్నారు. వారి గృహవసతికి ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి ఒక స్పష్టమైన విధానం రూపొందిస్తే బాగుంటుంది. ప్రజల గృహవసతి కోసం రెండు చోట్లా ప్రభుత్వాలు మంత్రివర్గ ఉపసంఘాలను నియమించాయి. ఆ ఉ

(తరువాయి పేజీలో)

## గండం గట్టెక్కేదెన్నడు?

(12వ పేజీ తరువాయి)

పసంఘాలు జర్నలిస్టులను కూడా ప్రజల్లో భాగంగా గుర్తించి గృహవసతికి తగు ఏర్పాట్లు చేయడం అవసరం. అందుకు అవసరమైన సమగ్రమైన జీవో తీరుకురావాలి. ఆ సందర్భంగా ఇప్పటికే ఎంతోకొంత ప్రగతిలో ఉన్న కేటాయింపు విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని ఆ ప్రక్రియ పూర్తయ్యేట్లు చూడాలి.

సమాజంలోని విభిన్న వర్గాలకు ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తున్నప్పుడు అనుసరించే మార్గదర్శకాలనే జర్నలిస్టుల విషయంలో కూడా పాటించవచ్చు. దానికి తోడు జర్నలిస్టులుగా పనిచేస్తున్నవారిని గుర్తించేందుకు యాజమాన్యాలు జారీ చేసే లేఖలు పరిగణనలోకి తీసుకోవచ్చు. చిన్న పత్రికలకు సంబంధించి ఆయా చిన్నపత్రికల సంఘాలతో మాట్లాడి మార్గదర్శకాలను రూపొందించవచ్చు. బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టులకు సంబంధించి ఆయా యాజమాన్యాలు ఒచ్చే లేఖలు, ఇప్పటికే రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పరచిన నియమనిబంధనలు సరిపోతాయి. అందుకు భిన్నంగా జర్నలిస్టుల గృహవసతి సమస్య పై ప్రభుత్వాలు లేవనెత్తుతున్న అంశాలు సమస్యను వాయిదా వేయడానికి మాత్రమే తోడ్పడతాయి. రాష్ట్రాల ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల సానుకూల వైఖరితో వారికి గృహవసతి కల్పించే దిశగా చొరవ చూపించడం తక్షణ

# జర్నలిస్టులు, సిబ్బంది ఐక్యతకు రాయపూర్ పరిష్కారమే మార్గం




**రాయపూర్‌లో 640 మంది జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల కోసం ఏర్పాటైన 20 బ్లాకుల కాలనీ**

చత్తీస్‌గడ్ రాజధాని రాయపూర్‌లో జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టులు 640 మందికి 20 బ్లాకులతో గృహవసతి లభించింది. మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఇతర సిబ్బంది సమష్టిగా సాధించిన విజయమిది. ఈ విజయం మనందరం అనేక పాఠాలు నేర్చుకోవాలి. జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు కలసి ఉంటే ఎన్నో విజయాలు సాధించేందుకు అవకాశం ఉంటుందిన ఈ సంఘటన రుజువు చేసింది. గృహవసతి పొందినవారిలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, విడియో జర్నలిస్టులు, వివిధ మీడియా సంస్థల్లో పనిచేసే నాన్‌జర్నలిస్టులు ఉన్నారు. మొత్తం జాబితాలో 960మంది ఉంటే వారు ఏర్పరచుకున్న నియమనిబంధనలతో 640మందిని అర్హులుగా ఎంపిక చేసి గృహవసతి కల్పించారు. మిగిలినవారు కూడా నియమనిబంధనల పరిధిలోకి రాగానే వారుకూడా గృహవసతి పొందేందుకు అర్హులవుతారు. ఇది నిరంతరంగా కొనసాగే పథకంగా ఉంటుంది. దాదాపు మూడు దశాబ్దాల అనంతరం జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు కలిసి పనిచేస్తే మీడియా మరింత గొప్పగా పరిఢవిల్లేందుకు

(13వ పేజీ తరువాయి)
వీలుంటుంది అనేందుకు ఇదో ఉదాహరణ.
గతాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే తెలుగునాట అదే పరిస్థితి ఉండేది. అప్పట్లో ప్రింట్ మీడియా ఒకటి, అర ఎడిషన్లతో కొనసాగేది. అందులో పనిచేసే జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు సంఘటితంగా ఏర్పాటుచేసుకున్న ప్లాంట్ లెవల్ యూనియన్లు చాలా బళంగా ఉండేవి. సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో ముందుపీఠిన నిలిచేవి. ఆ సంఘాలకు అవసరమైన నైతిక బలాన్ని అందించేందుకు జర్నలిస్టు సంఘాలు తోడ్పడేవి. అప్పట్లో ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, డెక్కన్‌క్రానికల్, ఉదయం సంస్థల్లో బలమైన ప్లాంట్ యూనియన్లు పనిచేశాయి. సమస్యల పరిష్కారానికి అవసరమైతే సమ్మెకు కూడా సిద్ధపడ్డ సందర్భాలున్నాయి. వేతన సవరణ ఒప్పందాలను అమలు చేయించు కోవడంతో పాటు వ్యక్తిగతంగా సిబ్బందికి యాజమా న్యాలతో వచ్చే సమస్యల పరిష్కారానికి కృషి చేసేవి.
శాస్త్ర, సాంకేతిక ప్రగతిని సంఘాలు సకాలంలో గుర్తించి అందుకు తగిన విధంగా ప్లాంట్ లెవల్ యూనియన్ల నిర్మాణానికి కృషి చేయడంలో వెనకబడడంతో మీడియా స్వరూపం మారిపోయింది. దానికి తోడు మీడియాలో పనిచేస్తున్న సిబ్బంది పట్ల యాజమాన్యాల వైఖరి కఠినంగా మారడం కూడా అందుకు కారణం ప్రచురణ కేంద్రాల సంఖ్య పెరగడం, కొన్ని పత్రికలు జిల్లాకొక ప్రచురణ కేంద్రం ఆరంభించడం, అందుకు తగినట్లుగా ప్లాంట్ యూనియన్ల ఏర్పాటు జరగకపోవడం మరోలోపం. ఇన్నేళ్ల తరువాత ఈ అంశాలన్నీ తిరిగి ప్రస్తావించుకునేందుకు రాయపూర్‌లో మీడియా సిబ్బందికి గృహవసతి కల్పనకు జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు ఐక్యంగా పనిచేయడం వల్లనే అది సాధ్యపడింది. జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు ఐక్యంగా పనిచేస్తే మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు, నాన్‌జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటుగా మీడియా ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి బాటలు వేయడం సాధ్యం.

## గృహవసతికి ఎదురు చూసే జర్నలిస్టులెందరు?

జర్నలిస్టుల గృహవసతికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ కేంద్రంగా ఒక సొసైటీ రాష్ట్రం విడిపోయాక ఏర్పడింది. అంతకుముందు ఉన్న నున్న సొసైటీకి స్థలం కేటాయించినప్పటికీ ఇప్పటివరకు ధర నిర్ణయించి అప్పగించలేదు. విశాఖపట్నంలో సొసైటీ మొత్తం సొమ్ము చెల్లించినప్పటికీ వారికి స్థలం స్వాధీనం చేయలేదు. హిందూపురంలో జర్నలిస్టులకు భూమి కేటాయించినా అది పరుల ఆక్రమణలో ఉంది. జిల్లాల పరిస్థితి పరిశీలిస్తే అన్ని జిల్లా కేంద్రాలతో పాటు అనేక పట్టణాలు, మండలాల్లో గృహవసతి కోసం ఎదురుచూసే జర్నలిస్టులు అనేకమంది ఉన్నారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులకు ఒన్ ఆఫ్ సెవెంటీ చట్టం కారణంగా గృహవసతి పొందే అవకాశాలు లేవు. వారికి సమీపంలోనే మైదాన ప్రాంతంలోని గ్రామంలో కేటాయిస్తే ఎంతోకొంత మేలు కలుగుతుంది. రాష్ట్రంలో ఉన్న ప్రతి మండలంలో ప్రింట్ మీడియా నుంచి పనిచేసే విలేకరులుంటారు. నియోజకవర్గ కేంద్రంలో వీరికితోడు బ్రాడ్‌కాస్ట్ మీడియా రిపోర్టర్లుంటారు. జిల్లా కేంద్రాల నుంచి వచ్చే చిన్నపత్రికల కోసం పనిచేసేవారుంటారు. ఏ మండలానికి ఆ మండలం చూస్తే పెద్ద సంఖ్య కాదు. జిల్లా కేంద్రాల్లో, రాష్ట్ర రాజధానిలో మాత్రం ప్రచురణ కేంద్రాలుంటాయి కనుక డెస్క్‌లో పనిచేసే జర్నలిస్టులు కూడా జతకలుస్తారు. అయినప్పటికీ ప్రభుత్వం తలుచుకుంటే జర్నలిస్టులకు గృహవసతి కల్పించడం పెద్ద విషయం కాదు. నిరుపేదలకు రాష్ట్ర మంతటా లక్షల సంఖ్యలో గృహవసతి కల్పిస్తున్నప్పుడు, ఆ పేదలతో పాటు జర్నలిస్టులను వారి సేవలను దృష్టిలో పెట్టుకుని గృహవసతి కల్పించడం ప్రభుత్వం బాధ్యతగా భావించాలి.

# టెక్ పేరిట కార్పొరేట్ మీడియాకు వత్తాసు

సమాచార సేకరించే పని సహజంగా జర్నలిస్టులు చేస్తారు. వారు చిన్న, పెద్ద పత్రికలు, బ్రాడ్‌కాస్ట్ మీడియా సంస్థల్లో పనిచేస్తారు. వారు చేసే పనికి ఎంతోకొంత వేతనం ఇవ్వాలి. అలాంటివేమీ లేకుండానే బడా టెక్ కంపెనీలు సమాచారం సంపాదిస్తున్నాయి. ఆ సమాచారం ఉచితంగా అందిస్తున్నాయి. మరోపక్క ప్రకటనల పేరుతో ఆదాయం పొందుతున్నాయి. అయితే వీరికి వచ్చే ఆదాయం వల్ల మరొకరి ఆదాయానికి గండి పడుతోంది.

## మీడియా ఆదాయానికి గండి

అతిపెద్ద బహుళజాతి కంపెనీలుగా ఉన్న గూగల్, యూట్యూబ్, ఫేస్‌బుక్‌లు భారతదేశంలోని మీడియా కంపెనీల ప్రకటనల ఆదాయానికి గండి కొడుతున్నాయి. సమాచార సేకరణకు మీడియా కంపెనీలు ఖర్చు చేస్తాయి. కానీ టెక్ కంపెనీలు అందుకోసం ఏమాత్రం వ్యయం చేయవు. కానీ అవి మీడియా సంస్థల ఆదాయానికి ఎసరు పెటుడుతన్నాయి. ప్రకటనల ద్వారా సంప్రదాయక మీడియా సంస్థలకు ఆదాయం లభిస్తుంది. ఆ వచ్చే ఆదాయంలో ఇటీవల కాలంలో ఎక్కువ భాగం ఈ టెక్ కంపెనీలకు బదిలీ అవుతున్నట్టు రాజ్యసభలో జరిగిన చర్చలో వెల్లడైన వివరాలను బట్టి తెలుస్తున్నది.

2021-22లో గూగుల్ ఇండియాకు ప్రకటన ద్వారా వచ్చిన ఆదాయం 24,927 కోట్లు. ఫేస్‌బుక్ ఆదాయం 16,189 కోట్లు. అంతకు ముందు యేడాదితో పోలిస్తే ఈ ఆదాయం 75 శాతం పెరిగింది.

## మీడియాకు ప్రభుత్వ బాసట

టెక్ కంపెనీలు సమాచార సేకరణకు ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయవు. ఈ పరిస్థితిని గమనించిన ప్రభుత్వం చట్టంలో మార్పులు తెచ్చి మీడియా సంస్థలకు రావలసిన న్యాయమైన వాటా వారికి వచ్చేలా చూసే ప్రయత్నంలో ఉంది. అందుకు అనుగుణంగా ఇండియన్ డిజిటల్ చట్టంలో సవరణలను చేపట్టబోతున్నట్టు కేంద్రప్రభుత్వం చెబుతోంది. అందుకు సాక్ష్యంగా ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఇప్పటికే కొన్ని చట్టాలున్నాయని వివరణలు ఇస్తోంది. మంచిపనే. ఆదే సమయంలో మీడియా సంస్థలు చట్టబద్ధంగా తాము చెల్లించాల్సిన వేతనాలు, ఇతర సదుపాయాలను తమ తమ సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులకు, సిబ్బందికి చెల్లిస్తున్నారా అని విషయాన్ని మాత్రం కేంద్ర ప్రభుత్వం అనువుగా దాటవేసింది.

## మీడియాలో పనిచేసేవారి మాటేమిటి?

జస్టిస్ గురుభక్ష్ మతీజియా వేతన సంఘం జర్నలిస్టులకు, నాన్ జర్నలిస్టులకు సిఫారసు చేసిన వేతనాలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. అది అమలుకు నోచుకోని స్థితిలో జర్నలిస్టు సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. సుప్రీంకోర్టు 2014 ఫిబ్రవరిలో వేతన సిఫారసులు అమలు చేయాలని నిర్దిష్టమైన ఆదేశాలను జారీచేసింది. అవి అమలుకాలేదు. వాటి అమలును పర్యవేక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ విషయంలో మౌనముద్ర వహించింది.

## ~~జర్నలిస్టు చట్టాల రద్దు ఎవరి మేలు కోసం?~~

మరోపక్క వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని రద్దుచేయాలని కోర్టుకెక్కిన యాజమాన్యాలకు సుప్రీంకోర్టు జర్నలిజం ప్రత్యేకమైన వృత్తి, దీన్ని పరిరక్షించేందుకు ఆ చట్టాలు అవసరమని స్పష్టం చేసింది. మరోపక్క మీడియా విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో ప్రింట్ మొదలు డిజిటల్ మీడియా వరకు అన్నింటినీ ఈ చట్ట పరిధిలోకి తీసుకురావాలని సంఘాలు కోరుతున్నాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన కార్మిక చట్టాల జాబితాలో మీడియాకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన సవరణ చట్టాలను చేర్చింది.

## మారిన యాజమాన్యాల ధోరణి

మీడియా సంస్థల ఆదాయానికి గండి కొట్టడం వల్ల ఇతర మార్గాల ద్వారా తమ ఆదాయాలను నిలబెట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు పెయిడ్

న్యూస్, ప్రమోషన్ న్యూస్ స్టోరీస్ తదితరాల పేరిట ప్రైవేటు సంస్థలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రభుత్వాలను, రాజకీయ పార్టీలను తమ ఆదాయ వనరులుగా మార్చుకునేందుకు వారి అడుగులకు మడుగులు వత్తుతున్నాయి. దానికి తోడు జర్నలిస్టులను, సిబ్బందిని చాలావరకు తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. కొవిడ్ పేరిట పెద్దఎత్తున జర్నలిస్టులు, ఇతర సిబ్బంది సంఖ్య తగ్గించారు. మీడియాలో వాస్తవ పరిస్థితి అసంఘటిత రంగంలో ఉండే అవ్యవస్థ కంటే దారుణమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

**కార్పొరేట్ల కౌగిట్లో యాజమాన్యాలు**

ఈ దశాబ్ద కాలంలో చోటుచేసుకున్న అతి పెద్దమార్పు మీడియా కార్పొరేట్ సంస్థల కౌగిట్లోకి వెళ్లిపోతున్నది. ఇప్పటికే దేశంలోని అన్ని ప్రధాన మీడియా సంస్థలు రెండు, మూడు కార్పొరేట్ సంస్థల అధీనంలోకి వెళ్లిపోయాయి. అక్కడక్కడా నిష్పాక్షికంగా పనిచేస్తున్నవారున్నప్పటికీ వారి శక్తి చాలా పరిమితమైపోయింది.

**మీడియా కమిషన్ అవసరం**

ఈ పరిస్థితుల్లో మార్పు రావాలి. దేశంలోని కాలమాన పరిస్తితులను మీడియా ప్రతిబింబించాలి. సోషల్ మీడియా ప్రవేశం పరిస్థితిలో కొంత మార్పు తెచ్చినప్పటికీ షది ఎక్కువకాలం కొనసాగలేదు. రాజకీయ పార్టీలు, కార్పొరేట్ సంస్థలు సోషల్ మీడియాను తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఆ ప్రక్రియలో ఏది నిజమో ఏది కాదో తెలియని పరిస్థితి ఏర్పడింది. వాస్తవ పరిస్థితి ఏమిటో ప్రజలకు తెలియజేసే యంత్రాంగం ఏర్పడాలి. అందుకు వీలుగా స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో ఏర్పడిన మొదటి ప్రెస్ కమిషన్, దేశంలో అత్యయిక పరిస్థితి అనంతరం వచ్చిన రెండో ప్రెస్ కమిషన్ లాంటివి అవసరం. ప్రస్తుత కాలమాన పరిస్థితులను, మీడియావైఖరిని తులనాత్మక దృష్టితో చూసి మొత్తం మీడియా అంతటినీ ఒక గొడుగు కిందకు తీసుకువచ్చేందుకు వీలైన ఏర్పాటు జరగాలి. మీడియా యాజమాన్యాలు ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారో పరిశీలించి, అందులో పనిచేసే జర్నలిస్టులు, ఇతర సిబ్బంది జీవన పరిస్థితులు సజావుగా సాగేందుకు వీలైన అధ్యయనం జరగాలి. ఫలితంగా నూతన సమాచార వ్యవస్థ ప్రజలకు బాధ్యత వహించే రీతిగా పనిచేసేందుకు సంసిద్ధం చేయాలి. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాస్వామ్యవాదులు తమ వంతు ప్రయత్నాలు చేయాలి.


# జర్నలిస్టులపై అట్రాసిటీ కేసు చెల్లదు: హైకోర్టు

సమాచార సేకరణ విధుల్లో ఉన్న జర్నలిస్టుపై కులం పేరుతో వేధింపులు చేశారనే అరోపణ ఎంతమాత్రం చెల్లుబాటు కాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రకటించింది. ఈ మేరకు జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో ఉన్న జర్నలిస్టుకి ఎదుటివారు ఏ సామాజిక వర్గమో ఎలా తెలుస్తుంది?'' అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ విధులు నిర్వర్తించే ఓ మహిళా కానిస్టేబుల్ సమాచార సేకరణ పనిలో ఉన్న జర్నలిస్టులపై ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు ఎలా నమోదు చేస్తారని పోలీసులను నిలదీసింది. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలంటే ఫిర్యాది దారు ఏ సామాజికవర్గానికి చెందినవారో నిందితులకు తెలిసి ఉండాలని, కానీ ప్రస్తుత కేసులో ఫిర్యాదుదారు కులం గురించి విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు తెలియదని అభిప్రాయపడింది.

అందువల్ల జర్నలిస్టులపై ఎస్సీ, ఎస్టీ కేసు చెల్లదని స్పష్టం చేసింది.

తమపై ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్ 3(2)(ఎ) కేసు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ ఇద్దరు జర్నలిస్టులు హైకోర్టును ఆశ్రయించగా, ఫిబ్రవరి 14న ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎం. మానవేంద్రనాథ్ రాయ్ విచారణ జరిపారు.




# బిబిసి ఆఫీసుల్లో ఐటి 'సర్వే'

ఢిల్లీ, ముంబయిలో ఉన్న బీబీసీ కార్యాలయాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు 'దాడులు' నిర్వహించారు. అయితే ఈ సోదాలపై ఐటీ అధికారులు వివరణ ఇచ్చారు. సర్వే మాత్రమే చేస్తున్నామని, సోదాలు చేయట్లేదని తెలిపారు.

ఢిల్లీ, ముంబయిలో ఉన్న బీబీసీ కార్యాలయాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు 'దాడులు' నిర్వహించారు. మోడీ డాక్యుమెంటరీ వివాదం నేపథ్యంలో ఈ 'దాడులు' జరిగాయి. ఐటీ శాఖ డైరెక్టర్ జనరల్ ఈ మేరకు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ సోదాలపై ఐటీ అధికారులు వివరణ ఇచ్చారు. సర్వే మాత్రమే చేస్తున్నామని, సోదాలు చేయట్లేదని తెలిపారు. ట్రాన్స్‌ఫర్, ప్రైసింగ్ నిబంధనలు, లాభాల మళ్లింపు వంటి అంశాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఐటీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. కొన్ని వారాల క్రితమే నరేంద్ర మోడీ పై "ఇండియా.. ద మోడీ క్వశ్చన్" పేరిట బీబీసీ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. రెండు భాగాలుగా దీన్ని రూపొందించింది. 2002లో మోడీ సీఎంగా ఉన్న సమయంలో గుజరాత్‌లో జరిగిన అల్లర్ల గురించి చెప్పడమే ఈ డాక్యుమెంటరీ ముఖ్య ఉద్దేశం. ఈ నేపథ్యంలోనే ఆదాయ పన్ను శాఖ అధికారులు బీబీసీపై దాడులు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ దాడుల్లో కొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. మొబైల్స్, ఫోన్స్, లావ్‌ట్యాప్‌లు, కంప్యూటర్ జప్తు చేసినట్లు వెల్లడించారు.

ఫిబ్రవరి 13 ఉదయం 11 గంటలకు ఢిల్లీ, ముంబయిలోని కార్యాలయాల్లోకి ఐటీ అధికారులు చేరుకున్నారు. వెంటనే బీబీసీ ఉద్యోగుల ఫోన్లను కార్యాలయంలోనే ఓ చోట ఉంచాల్సిందిగా ఆదేశించారు. లండన్ హెడ్ ఆఫీస్‌తో పాటు భారత్‌లోని కార్యాలయం బిజినెస్ ఆపరేషన్లకు సంబంధించిన డాక్యుమెంట్ల కోసం అధికారులు వెతుకుతున్నారు. బీబీసీ అనుబంధ కంపెనీలకు సంబంధించిన ట్యాక్స్ వివరాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఇది పూర్తిగా బీబీసీ బిజినెస్ ఆపరేషన్లకు సంబంధించినదే. సంస్థ ప్రమోటర్లు, డైరెక్టర్ల నివాసాలపై ఐటీ సోదాలు జరగడం లేదు' అని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఢిల్లీ, ముంబయి కార్యాలయాల్లో ఐటీ సర్వేకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్టు బీబీసీ తెలిపింది. వీలైనంత త్వరగా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు బీబీసీ ప్రెస్ కార్యాలయం ట్వీట్ చేసింది. మరోవైపు బీబీసీ ఆఫీసుల్లో ఐటీ సర్వేపై బ్రిటన్ ప్రభుత్వం స్పందించింది. ఈ వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది.

**ఎన్.ఎ.జె. ఖండన**

బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి) ఢిల్లీ, ముంబాయ్

కార్యాలయాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు సర్వే పేరిట సోదాలు చేయడాన్ని ఎడిటర్స్ గిల్డ్ తో పాటు నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స (ఎన్.ఎ.జె) తీవ్రంగా ఖండిస్తోంది. ఈ మేరకు ఎన్ఎజె అధ్యక్షులు ఎస్కె పాండే, సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, జాయింట్ సెక్రటరీ సుజాత మధోక్ ఒక ప్రకటన విడుదల చేశారు. అప్రకటిత సెన్సార్షిప్ అమలవుతున్నదనేందుకు ఇంతకు మించిన నిదర్శనం ఏముంటుందని ఎన్ఎజె ప్రశ్నించింది. స్వతంత్ర జర్నలిజం ఆనవాళ్ళు కనిపించకుండా చేసేందుకు, స్వతంత్ర భావాలను వెలిబుచ్చే గళాలు వినిపింకుండా, కనబడకుండా చేసేందుకు అణిచివేత చర్యల్లో భాగంగా సాగిస్తున్న ప్రయత్నమిదని విమర్శించింది. భిన్నమైన అభిప్రాయాలు వినిపించకుండా కొంతు నొక్కేయడం ప్రజాస్వామ్యానికి తీరని ముప్పని అభిప్రాయపడింది. బిబిసి డాక్యుమెంటరీని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ప్రచారంలోకి రాకుండా చేయడంలో భాగంగానే ఐటి చట్టం 2021కి ముసాయిదా సవరణలు రూపొందించారన్నారు. అందుకు అనుగుణంగానే ప్రెస్ ఇన్ఫరమ్మేషన్ బ్యూరోకు పోలీసు పెత్తనం అప్పగించడం ద్వారా ప్రభఉత్వానికి వ్యతిరేకంగా మీడియాలో వచ్చే అంశాలను తొక్కిపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

**కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ**

మరోవైపు, ఈ సోదాలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది. తాము అదానీ సమస్యపై జేపీసీ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేస్తూ ఉంటే అధికార పార్టీ మాత్రం బీబీసీ వెంట పడుతోందని ధ్వజమెత్తింది. ప్రభుత్వ తీరు వినాశకాలే విపరీత బుద్ధి అనే సామెతను గుర్తు చేస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మండిపడ్డారు.

కాంగ్రెస్ ఆరోపణలను బీజేపీ ఖండించింది. తప్పు చేయనప్పుడు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించింది. రాజ్యాంగాన్ని అనుసరించి దేశంలోని సంస్థలన్నీ పనిచేస్తాయని వ్యాఖ్యానించింది. బీబీసీ ప్రపంచంలోనే అత్యంత అవినీతితో కూడిన సంస్థ అని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. బీబీసీ దుష్ప్రచారం కాంగ్రెస్ అజెండాకు చక్కగా సరిపోతుందని భాజపా ప్రతినిధి గౌరవ్ భాటియా ఎద్దేవా చేశారు.

# విశాఖలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోంది. భీమిలి, అనందపురం, తగరపువలస ప్రాంతాల్లోని జర్నలిస్టులు ఏపీడబ్ల్యూజేఎఫ్ కొత్త సభ్యత్వం తీసుకోవడం, కార్డుల రెన్యువల్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు జి. శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి.రంగధామం, ఇతర జర్నలిస్టులు ఎల్.గణపతిరావు, జి. కె.జయంత్, ఆర్.నూకేష్ పాల్గొన్నారు.



# నాగార్జున యూనివర్సిటీ విసితో కొమ్మినేని భేటీ

ఆచార్య నాగార్జున యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ పి.రాజశేఖర్‌తో ఫిబ్రవరి 9న ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు భేటీ అయ్యారు. నూతనంగా ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి జర్నలిస్టుల కోసం ప్రారంభిస్తున్న డిప్లొమా ఇన్ జర్నలిజం కోర్సుకు సంబంధించిన సిలబస్ రూపకల్పన తదితర విషయాలపై వైస్ ఛాన్సలర్ పి.రాజశేఖర్‌తో చర్చించారు. జర్నలిజంలో వస్తున్న అత్యాధునిక మార్పులకు అనుగుణంగా అందరికి అర్థమయ్యేలా సరళ తరమైన వాడుక భాషలో కొత్త సిలబస్ రూపకల్పన చేయాలని యూనివర్సిటీ అధ్యాపకులకు ప్రెస్ అకాడమి చైర్మన్ సూచనలు చేసారు. ఈ సంధర్భంగా ఎంబిఎ కోర్సులో మీడియా మేనేజ్‌మెంట్ సబ్జెక్టు చేస్తున్నామని వైస్ ఛాన్సలర్ తెలిపారు. అందుకు యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌ను చైర్మన్ అభినందించారు. నాగార్జున యూనివర్సిటీ నిర్వహించబోతున్న ఎంబిఎ కోర్సులో మీడియా మేనేజ్ మెంట్ సబ్జెక్టు బాగుందని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి.కరుణ, జర్నలిజం విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అనిత, ప్రొఫెసర్ ఈ. శ్రీనివాస్ రెడ్డి, యూనివర్సిటీ ర్యాంక్ కోఆర్డినేటర్ డా. బిఎస్ నాగకిషోర్ రెడ్డిలు పాల్గొన్నారు. ప్రెస్ అకాడమి సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. జర్నలిజం ప్రొఫెసర్ బాబీవర్ధన్, అంబేద్కర్ యూనివర్సిటీ డైరెక్టర్ ఇన్‌చార్జ్ ఎల్వీకే రెడ్డి, ప్రొఫెసర్ సత్తిరెడ్డి, పద్మావతి మహిళా యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయలక్ష్మి, యోగివేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి, ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.సి వెంకటేశ్వర్లు, నాగార్జున యూనివర్శిటీ జర్నలిజం విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అనిత సిలబస్ కమిటీ సభ్యులుగా వున్నట్లు ప్రెస్ అకాడమి సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ తెలిపారు. ప్రెస్ అకాడెమీ నిర్వహించే డిప్లొమా కోర్సు అంశాలకు అవసరమైన సిలబస్‌ను రూపొందిస్తారు.



# విలేకరిపై హత్యాయత్నం



## పథకం ప్రకారం ఇనుప రాడ్లతో దాడి

దేవాలయ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి హోటల్ నిర్వహిస్తున్న ప్రచార సమాచారాన్ని పేపర్లో రాసి బయటపెట్టిన ఒక విలేకరిపై నలుగురు వ్యక్తులు ఫిబ్రవరి 8న ఇనుపరాడ్లతో దాడి చేసిన ఘటన తూర్పుగోదావరి జిల్లా గొల్లప్రోలులో సంచలనం రేపింది. స్థానికుల కథనం ప్రకారం గొల్లప్రోలు నగర పంచాయతీకి చెందిన మాదేపల్లి నాగేశ్వరరావు స్థానిక రాయవరం సెంటర్లో గడిచిన కొంతకాలంగా దేవాలయ స్థలాన్ని ఆక్రమించి హోటల్ నిర్వహిస్తున్నాడు. కొన్ని సంవత్సరాలుగా ప్రయాణికులకు నీడనిచ్చే నేరేడు చెట్టును సైతం అడ్డు తొలగించుకునేందుకు హోటల్ నిర్వాహకులు పొగ పెట్టి పాక్షికంగా మాడ్చేశాడు. ఇటీవల జరిగిన గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశంలో పదో వార్డు కౌన్సిలర్ మొగలి దొరబాబు దేవాలయ స్థలం దారి మార్గాన్ని ఆక్రమించి హోటల్ నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై హోటల్ నిర్వహణ కారణంగా ట్రాఫిక్‌నకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని తక్షణం హోటల్ తొలగించి దేవాలయానికి దారి మార్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కౌన్సిలర్ చెప్పిన విషయాన్ని స్థానిక విలేకరి కసిరెడ్డి రాంబాబు తాను పనిచేస్తున్న పత్రికలో రాశాడు. దీంతో విలేకరి రాంబాబు పై కక్ష పెంచుకున్న హోటల్ నిర్వాహకుడు నాగేశ్వరరావు అదన కోసం ఎదురు చూస్తున్నాడు. రాంబాబు స్థానిక శివాలయం కాలనీలో గల తన సోదరుని ఇంటికి వెళుతుండగా పథకం ప్రకారం దారి కాసిన నాగేశ్వరరావు అతని అనుచరులు రాంబాబు పై ఇనుపరాడ్లతో దాడి చేశారు. తన హోటల్ గురించి రాస్తావా అంటూ నాగేశ్వరరావు అతని అనుచరులు పట్టపగలు బహిరంగంగా విలేకరి రాంబాబును తీవ్రంగా గాయపరిచారు. దుండగుల దాడిలో రాంబాబు ఎడమకాలు తీవ్రంగా గాయమైంది. రాంబాబు అరుపులు కేకలు విని చుట్టుపక్కల వారు వచ్చి అడ్డుకోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. తనను హత్య చేసేందుకు ప్రయత్నించిన నాగేశ్వరరావు ఇతర వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విలేకరి రాంబాబు లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా పిఠాపురానికి చెందిన ఒక అధికారి కేసు రిజిస్టర్ కాకుండా చూస్తున్నట్లు సమాచారం. నిందితులతో సదరు అధికారి విలేకరిపై తప్పుడు ఫిర్యాదు ఇప్పించినట్లు తెలియ వచ్చింది.

# గుండెపోటుతో నానాజీ మృతి



చోడవరం కేంద్రంగా పనిచేస్తున్న మారేడిపూడి నానాజీ ఫిబ్రవరి 13న అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. నానాజీ కొంతకాలంగా విశాఖ సమాచారం పత్రికలో పనిచేస్తున్నారు. ఆయనకు స్థానికంగా రాజకయ నాయకులు, అధికారులు, విభిన్న వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు. అందరితో కలిసిపోయే వ్యక్తి. నానాజీ హఠాన్మరణం పట్ల మండలానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, పాత్రికేయులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.




# రాయచోటిలో విలేకరిపై కాల్పులు

రాయచోటిలో 10టివి విలేకరిగా పనిచేస్తున్న పర్వతరెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ సంఘటన జనవరి 31వ తేదీ జరిగింది. టీ తాగడానికి చిత్తూరు రింగ్‌రోడ్డు సెంటర్‌కు బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా ఈ సంఘటన జరిగింది. ఏదోరాయి వచ్చి తగిలిందని భావించి ఇంటికి వెళ్లిన పర్వతరెడ్డి నొప్పి తీవ్రంగా ఉండడంతో కుటుంబ సభ్యులతో కలిసి ఆసుపత్రిలో చూపించారు. ఎక్స్‌రే తీయగా ఇనుపవస్తువు శరీరంలో ఉన్నట్టు గమనించి ఆపరేషన్ చేశారు. తీరా చూస్తే అది తుపాకి తూటాగా తేదింది. దాంతో పర్వతరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆస్తితగాదాల కారణంగా ఈ కాల్పులు జరిగాయా, లేదా ఇతర కారణాలేవైనా ఉన్నాయా అని పోలీసులు విచారణ చేస్తున్నారు. నిజానికి ఆస్తితగాదాలు 2019లోనే పరిష్కారమయ్యాయని చెబుతున్నారు. దీంతో స్థానికంగా ఉన్న విలేకరులు ఆందోళన వెలిబుచ్చి ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించరు. ఎస్పీ హర్షవర్ధన్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ఈ కేసు విచారణ జరుపుతున్నారు. ఇటీవల కాలంలో సుపారీ గ్యాంగ్‌లు ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనే అనుమానాలు మలంగా వినిపిస్తున్నాయి. కేసును త్వరితగతిన విచారించి నేరస్తులను పట్టుకుంటామని ఎస్పీ విలేకరులకు హామీ ఇచ్చారు.



# సీనియర్ జర్నలిస్టు పెందుర్తి ప్రభాకర్ మృతి



స్నేహశీలి, మృదుస్వభావి, అందరితో కలిసిపోయే మంచి మిత్రుడు, ఆంధ్రజ్యోతి హైదరాబాద్ ఇంటర్‌నెట్ ఎడిషన్‌లో సబ్‌ఎడిటర్‌గా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు పెందుర్తి ప్రభాకర్ (55) ఫిబ్రవరి 12వ తేజీ మరణించారు. ఆయన సుదీర్ఘకాలం ఈనాడు దినపత్రికలో పనిచేశారు. ఆయన ఆంధ్రజ్యోతిలో చేరిన తరువాత చాలాకాలం స్టేట్‌బ్యూరోలో రిపోర్టర్‌గా పనిచేశారు. అనంతరం ఇంటర్నెట్ ఎడిషన్‌కు మారారు. విలేకరిగా, సబ్ ఎడిటర్‌గా తన విధులు నిర్వర్తించడంలో అన్నివేళలా ముందుండేవారు. వృత్తిపరంగా తన అనుభవాన్ని లుగురితో పంచుకోవడం ఆయనకు ఎంతో ఇష్టం. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.



# జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

## జంగారెడ్డి గూడెం మహా సభలో వక్తల వినతి

పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వాలు సానుభూతితో పరిష్కరించాలని ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ చింతలపూడి, పోలవరం నియోజక వర్గాల సమావేశంలో వక్తలు కోరారు. జంగారెడ్డిగూడెంలోని స్థానిక ప్రియదర్శిని కళాశాలలో

జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. ప్రభుత్వ వరంగా లభించే సౌకర్యాలు నిలిపివేశారని వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో సామాజిక బాధ్యత కలిగి జర్నలిస్టుల సంక్షేమం గురించి ప్రజా ప్రతినిధులు యోచించాలని విశిష్ట అతిథిగా విచ్చేసిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సేవా సంస్థ అధ్యక్షుడు ఆకుమర్తి రామారావు కోరారు. మీడియా సభ్యులు తన కుటుంబ సభ్యుల వంటి వారని పేర్కొన్నారు. వారికి ఏ అవసరం వచ్చినా తాను ముందుంటానని వాగ్దానం చేశారు. విద్యావేత్త అలుగు ఆనంద శేఖర్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన జర్నలిస్టుల సంఖ్య బాగా పెరిగిందని తెలిపారు. సమిష్టి గా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చెయ్యాలని కోరారు.

ప్రజాశక్తి జిల్లా రిపోర్టర్ ఎం గంగ రాజు ప్రసంగిస్తూ జర్నలిస్టుల పరిస్థితి



దారుణంగా ఉందన్నారు.అక్రిడిటేషన్లు తగ్గి పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. రాష్ట్ర కార్యదర్శి కె ఎన్ శంకర రావు మాట్లాడుతూ కలిసి ఉంటే కలదు సుఖం అన్నారు. ఐక్యతే బలం అని పిలుపునిచ్చారు. సూర్య మేనేజర్ పసుమర్తి రాము జర్నలిస్టుల కోసం తన వంతుగా ఇన్స్యూరెన్స్ తరహాలో సహాయం చేస్తానని వాగ్దానం చేశారు. బాబ్జి గ్రూప్ అధినేత షకీల్ బాబ్జి ప్రభృతులు మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన జర్నలిస్టులు తమ ప్రాంతాల్లోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యల గురించి వివరించారు. అనంతరం పోలవరం నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**పోలవరం నూతన కమిటీ ఎన్నిక**

ఈ సందర్భంగా పోలవరం నూతన కమిటి ఎన్నిక జరిగింది. పోలవరం నియోజకవర్గ అధ్యక్షుడుగా గిరికుమార్ జి, కార్యదర్శిగా బుచ్చిబాబు,కోశాధికారి గా అప్పారావు తదితరులతో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశానికి చింతలపూడి ఏపీడబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షుడు కె.చిన్నారావు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి గొల్లమందల శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్టులు జబీర్, సోమ శేఖర్, పి ఎన్ వి రామారావు తదితరులు పాల్గొన్నారు. రెండు నియోజకవర్గాలకు చెందిన ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభ విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియజేశారు.

# కర్నూలు వైద్యసిబ్బంది అనుచిత ప్రవర్తన

కర్నూలు సర్వజన వైద్య శాలలో గురువారం న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన స్టూడియో ఎన్ కెమెరామెన్ శేఖర్ పై అక్కడ ఉండే సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది అనుచితంగా మాట్లాడి దుర్భాషలాడారు. ఈ సంఘటనపై ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా కవర్ చేసే విలేకరులతో పాటు కర్నూలు నగరంలోని ఫెడరేషన్ నాయకులు, ఇతర జర్నలిస్టులు అక్కడకు వచ్చి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సంఘటన వివరాలు తెలియజేసే ప్రయత్నం చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ అందుబాటులో లేనందున సి ఎస్ ఆర్ ఎం ఓకు ఫెడరేషన్ ప్రతినిధివర్గం కర్నూలు నియోజకవర్గ అధ్యక్షులు

## జర్నలిస్టుల ఆగ్రహం

శివకుమార్ నాయకత్వంలో విజ్ఞప్తిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్ర, పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి నీలం సత్యనారాయణ, నగర కోశాధికారి నజీర్ బాషా, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, కర్నూలు నియోజకవర్గ ఉపాధ్యక్షులు విద్యాసాగర్, జిల్లా నాయకులు చంద్రమోహన్, నాగరాజు మునిస్వామి, గంగాధర్, శ్రీనాథ్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హాస్పిటల్ అధికారులు హామీ ఇచ్చారు. వెంటనే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని సి ఎస్ ఆర్ ఎం ఓ వెంకటేశ్వర రావు హామీ ఇచ్చారు.






# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

## మంత్రి బొత్స హామీ

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. కుటుంబ సమేతంగా శ్రీకాకుళం జిల్లాలోని అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి ఆలయాన్ని రాత్రి సందర్శించిన రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణను ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతలు, మీడియా జేఏసీ ప్రతినిధులు సత్కరించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలను ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకురాగా గతంలోనే తమ దృష్టికి ఏపీడబ్ల్యూజేఎఫ్ నేతలు తీసుకొచ్చిన సమస్యలపై సమాచార పౌరసంబంధాల కమిషనర్ మాట్లాడామని, మరికొన్ని సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని, జర్నలిస్టుల సంఘాలకు అక్రిడిటేషన్ కమిటీ స్థానం కల్పించాలని, చిన్న, మధ్యతరహా పత్రికలు, లోకల్ కేబుల్ ఛానళ్లలో డివిజన్, నియోజకవర్గ కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు గతంలో మాదిరిగానే మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికల ఎంప్యానల్మెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని, అన్ని పత్రికలకు ప్రభుత్వపరంగా ప్రకటనలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, బస్సు పాస్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ మంత్రి బొత్సను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. మంత్రిని బొత్సను కలిసిన వారిలో జర్నలిస్ట నేతలు ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు ఎన్.వి.రమణ, జి.లక్ష్మణరావు, భీమారావు, ఎన్.విజయ్కుమార్, కె.శివశంకర్, జేఏసీ ప్రతినిధులు డోల అప్పన్న, చింతపల్లి నాగభూషణ్, తిత్తి ప్రవీణ్ కుమార్, నాగు, టెంక శ్రీను, గురుమూర్తి, అన్నెపు నాగేశ్వరరావు, రౌతు సూర్యనారాయణ తదితరులున్నారు.

# నాలుగో స్తంభాన్ని కూలిపోనివ్వొద్దు...

"బెయిల్ వచ్చిన తర్వాత కూడా నన్ను జైల్లో ఉంచారు. ఈ రెండు సంవత్సరాలు నాకు చాలా కఠినంగా గడిచాయి. అయితే నేను ఎప్పుడూ భయపడలేదు. ఇకముందూ భయపడను. నేనిప్పుడు నా పోరాటాన్ని క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా కొనసాగిస్తాను'' - సిద్దిఖీ కప్పన్.

తన పని తాను చేయడానికి ప్రయత్నించినందుకు 850 రోజుల కస్టడీ తర్వాత గురువారం ఉదయం జైలు నుండి విడుదలయ్యాడు జర్నలిస్ట్ సిద్దిఖీ కప్పన్. ఇప్పటికైనా కప్పన్ బెయిల్‌పై విడుదలవ్వడం ఒక ఊరట. కానీ అతను ఏ కారణంచేత నేరస్థుడయ్యాడనేది మాత్రం ప్రజాస్వామ్యానికి ఇంకా ఓ సవాలుగానే మిగిలివుంది. హత్రాస్‌లో ఓ దళిత బాలికపై అమానవీయంగా దాడిచేసి చెరిచి చంపిన కిరాతక పర్వాన్ని రిపోర్టింగ్ చేయాలనుకోవడమే కప్పన్ నేరమైపోయింది. మార్గమధ్యంలోనే అరెస్టు చేసి 'క్రూరమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా)' కింద జైల్లో పెట్టారు. ఇప్పుడు ఆయన విడుదల ఆనందించ తగినది కాగా, ఈ సందర్భంగా ఆయన 'క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతా' నని చేసిన ప్రకటన ఆహ్వానించ తగ్గది.

ప్రస్తుతం జర్నలిస్టులపై నిర్బంధం గతమెన్నడూ ఎరుగనంత తీవ్రంగా కొనసాగుతోంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, మోడీ నేతృత్వంలో బీజేపీ



ప్రభుత్వమేర్పడ్డాక అది పరాకాష్టకు చేరింది. రిపోర్టర్స్ వితవుట్ ఫ్రాంటియర్స్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల్లో 2021లో మనస్థానం 142 కాగా, ఇప్పుడు 150వ స్థానం. కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే) ప్రచురించిన ''జైలు జనాభా లెక్కల'' ప్రకారం, డిసెంబర్ 1, 2022 నాటికి, భారతదేశంలో ఏడుగురు జర్నలిస్టులు ఖైదీలుగా ఉంటే, అందులో ఆరుగురి మీద 'ఉపా' కిందనే అభియోగాలు మోపడం గమనార్హం. ఇది తీవ్రవాద నిరోధక చట్టం. కానీ అత్యంత ఆశ్చర్యకరంగా అనమ్మతినీ, అభిప్రాయాలనూ. ప్రజాప్రయోజన జర్నలిజాన్నీ అణిచివేసేందుకే ఉపయోగించబడు తోందన్నది మన కళ్ళముందరి సత్యం. ఇప్పుడు కప్పన్, మరొక జర్నలిస్ట్ మహ్మద్ మనన్ దార్ విడుదలయ్యారు. గౌతమ్ నవ్‌లఖాను గృహనిర్బంధంలో ఉంచారు. మిగిలిన జర్నలిస్టులు ఇప్పటికీ జైలులోనే మగ్గుతున్నారు. వారిలో ఒకరైన ఆసిఫ్ సుల్తాన్ దాదాపు నాలుగున్నర సంవత్సరాలుగా జైలు జీవితాన్నే అనుభవిస్తున్నారు.

ఇలా ఎందుకు జరుగు తోంది అంటే అది కూడా స్పష్టమే. చట్ట విరుద్ధ కార్య కలపాల నిరోధక చట్టం (ఉపా), జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ), దేశద్రోహం, ప్రజా భద్రతా చట్టం (పిఎస్ఏ) వంటి క్రూరమైన చట్టాల వల్ల మాత్రమే జర్నలిస్టులను ఎక్కువ కాలం నిర్బంధించడం సాధ్యమవుతుంది. ఈ చట్టాల ప్రకారం ఒకసారి అభియోగాలు మోపితే, విచారణ ఏండ్ల తరబడి సాగుతున్నప్పుడు బెయిల్ పొందడం చాలా కష్టం. అందుకే తమను ప్రశ్నించే పాత్రికేయులపై ఈ క్రూర నిర్బంధ చట్టాలను ప్రయోగిస్తున్నారు. ఈ కారణంగా వారు సుదీర్ఘకాలం జైలులో గడపవలసి రావడమే కాదు, తమ ఉద్యోగాలనూ కోల్పోవలసి వస్తోంది. అన్నిటికీ మించి ఇది మిగతా పాత్రికేయ సమూహాలను తీవ్రమైన కలవరానికీ, భయభ్రాంతులకూ గురిచేస్తుంది. ఈ భయం జర్నలిజం యొక్క మౌలిక లక్షణాలనే ధ్వంసం చేస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, నిజం మాట్లాడటమే నేరమనే భయానక పరిస్థితులు సృష్టిస్తే జర్నలిస్టులు కేవలం స్టెనోగ్రాఫర్‌లుగా మారిపోతారని ఈ ఏలినవారి భావన..!

జర్నలిజం నేరంగా పరిగణింపబడు తుందనడానికి కప్పన్ ఉదంతమే ఒక ఉదాహరణ. అతనికి దాదాపు రెండు సంవత్సరాల నిరీక్షణ తర్వాత, 2022 సెప్టెంబర్ 9న ''ప్రతి పౌరునికి భావవ్యక్తీకరణ హక్కు ఉంది'' అని

పేర్కొంటూ భారత సర్వోన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే, 2021లో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌చే మోపబడిన మరొక కేసులో అతను జైలులోనే ఉన్నాడు. ఈ కేసులో కూడా అతను డిసెంబర్ 2022 చివరలోనే బెయిల్ పొందాడు. అయినప్పటికీ ఫిబ్రవరి 2దాకా విడుదల కాలేకపోయాడు. ఇంఫాల్‌కు చెందిన జర్నలిస్ట్ కిషోర్‌చంద్ర వాంగ్‌ఖేమ్ గురించి కూడా ఇక్కడ చెప్పుకోవాలి. అతను సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ యూట్యూబ్ వీడియోలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్, ఆర్ఎస్ఎస్‌లను విమర్శించాడు. ఇంకేముంది దేశద్రోహ నేరం(ఎన్ఎస్ఏ) కింద అరెస్టయ్యాడు. మణిపూర్ హైకోర్టు 2019 ఏప్రిల్‌లో వాంగ్‌ఖేమ్ మీద మోపిన అభియోగాలను రద్దు చేసి జైలు నుంచి విడుదల చేసింది. కానీ సెప్టెంబర్ 2020లో మణిపూర్ పోలీసులు అదే దేశద్రోహ ఆరోపణలపై అతన్ని రెండవసారి అరెస్టు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే జర్నలిస్టులపై డజన్ల కొద్దీ కేసులను ఉదహరించ వచ్చు. ప్రజా పక్షం వహించే జర్నలిజాన్ని నియంత్రించడానికే ప్రభుత్వాలు ఈ చట్టాలను ఉపయోగిస్తున్నాయని ఇది స్పష్టంగా సూచిస్తోంది. ఈ నేపథ్యంలో పత్రికా స్వేచ్ఛ కోసం, నిజమైన జర్నలిజం కోసం పాత్రికేయ సమాజం మాత్రమే కాదు, పౌరసమాజమూ సమాయత్తం కావాలి. అలా చేయడంలో మనం విఫలమైతే, ప్రజాస్వామ్య సౌధం నాలుగో స్తంభం కూలిపోతుంది.
(సంపాదకీయం. నవ తెలంగాణ)

# జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, కొందరికే ఇచ్చి వివాదాలు కొనితెచ్చుకోవడం తమకు ఇష్టం లేదని రాష్ట్ర మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

సుప్రీం కోర్టు తీర్పు మేరకు తమ సొసైటీ సభ్యులకు ఇంటి స్థలాలు కేటాయించాలని జవహర్ లాల్ నెహ్రు జర్నలిస్ట్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ వంశీ నేతృత్వంలో జర్నలిస్ట్స్ ప్రతినిధి బృందం అసెంబ్లీ లాబీలో మంత్రి కేటీఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేయగా, ఆయన పై విధంగా స్పందించారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన పలువురు జర్నలిస్టులు నేటికి సొంత ఇండ్లు లేకుండా ఉన్నారని, వారికి కూడా న్యాయం చేయాల్సిన బాధ్యత తమపై ఉంటుందన్నారు. కొందరికే ఇంటి స్థలాలు అందించి మిగితావారందరినీ నిరాశపర్చడం సరైంది కాదన్నారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇలాంటి తలనొప్పులు వద్దని ఆయన సూచించారు. ఇందుకుగాను ఎలాంటి వివాదాలకు తావు కల్పించకుండా, అందరి సమన్వయంతో, అర్హులైన జర్నలిస్టులందరీ జాబితాను రూపొందించుకొని తన వద్దకు వస్తే, సీఎం కేసీఆర్ ను కలిసి ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించేందుకు తనవంతు సహకారాన్ని అందిస్తానని కేటీఆర్ తేల్చి చెప్పారు. హైదరాబాద్ నగరంలో జర్నలిస్టులు ఏర్పాటుచేసుకున్న పలు సొసైటీలతో పాటు అనేక మంది జర్నలిస్టులు ఏ సొసైటీలో సభ్యులుగా చేరకుండా ఉన్నవారు అనేకమంది ఉన్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా అందరికీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ రీతిలో మొత్తం జాబితాను తయారుచేసే తీసుకువస్తే జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఇదిలావుండగా వినతి పత్రం అందించి, ఫోటో తీసుకునేందుకు సొసైటీ ప్రతినిధి బృందం ప్రయత్నించగా అందుకు కేటీఆర్ తిరస్కరించారు.

# జర్నలిజంలో ఉండాలంటే డిగ్రీ లేదా డిప్లమా తప్పనిసరి

## ప్రెస్ కౌన్సిల్ ప్యానల్ సూచన

జర్నలిస్టు వృత్తిలో కొనసాగాలంటే జర్నలిజంలో డిప్లమా లేదా డిగ్రీ అవసరమని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్యానల్ అభిప్రాయపడింది. భోపాల్‌లో రెండు రోజులపాటు జరిగిన పిసిఐ ప్యానల్ కమిటీ సమావేశం ప్రత్యేకించి ఈ అంశంపై చర్చించింది. ఇటీవల సుప్రీంకోర్టు ప్రభుత్వానికి జారీ చేసిన ఆదేశాలతో ప్రభుత్వం ఈ ప్యానల్ కమిటీని నియమించింది. ఈ ప్యానల్ కమిటీలో జర్నలిజం రంగానికి సంబంధించిన వివిధ కాలకు సంబంధించిన వారితోపాటు విద్యావేత్తలు పాల్గొన్నారు. మఖన్‌లాల్ చతుర్వేది నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్స్‌లో రెండు రోజులపాటు ఈ సమావేశం జరిగింది. ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు తప్పనిసరిగా డిగ్రీ క్వాలిఫికేషన్ కలిగి ఉండాలని ఈ సమావేశం సూచించింది. ఇటీవల సుప్రీంకోర్టు ప్రభుత్వానికి జారీ చేసిన కొన్ని నిర్దిష్ట ఆదేశాల కారణంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ ప్యానల్‌ను ఏర్పాటు చేసిందని ప్యానల్ సభ్యుడైన సీనియర్ జర్నలిస్టు ప్రకాష్ దూబే తెలియజేశారు. ఈ కమిటీలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ జె. ఎస్. రాజ్‌పుత్ ఆయనతోపాటు దైనిక్ భాస్కర్ గ్రూప్ పత్రికల సంపాదకులు ప్రకాష్ దూబే, జన మోర్చా సంపాదకులు సుమన్ గుప్తా, చిన్న పత్రికలకు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్యాంసింగ్ పన్వర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ప్యానెల్‌లో ఉన్న సభ్యుల సూచనల మేరకు జర్నలిజంలో కొనసాగాలంటే జర్నలిజంలో డిగ్రీ లేదా డిప్లమా ఉండాలని సమావేశం అభిప్రాయపడినట్లు దూబే తెలియజేశారు. మఖన్‌లాల్ చతుర్వేది విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ కేజీ సురేష్ మాట్లాడుతూ వివిధ రకాల వృత్తుల్లో కొనసాగుతున్న డాక్టర్లు, ఇంజనీర్లు ఆయా రంగాలలో వృత్తి నిపుణులుగా ఎటువంటి ప్రమాణాలను కలిగి ఉన్నారో అదేవిధంగా జర్నలిస్టుగా జర్నలిజంలో కొనసాగాలనుకుంటే అందుకు తగిన విద్యా ప్రమాణం తప్పనిసరి అవసరమని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశాలు ముగిసిన అనంతరం వారు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి సమావేశ వివరాలను తెలియజేసి నివేదికను సమర్పించారు. ముఖ్యమంత్రి చౌహాన్ ఆ కమిటీ అందించిన నివేదిక జర్నలిజం వృత్తి పురోభివృద్ధికి తోడ్పడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# మారేమండ సీతారామయ్య కన్నుమూత

సీనియర్ జర్నలిస్టు మారేమండ సీతారామయ్య (75) ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన దాదాపు 50 సంవత్సరాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగారు. వివిధ పత్రికల్లో పనిచేశారు. ఆయన మృతికి నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్‌లు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు నాగార్జున యూనివర్సిటీ విసి రాజశేఖర్‌ను కలిసప దృశ్యం చిత్రంలో యూనివర్సిటీ అధికారులు





పాట్నాలో జరిగిన ఎన్‌డబ్ల్యుఎంఐ సమావేశాల దృశ్యాలు






పాట్నాలో
జరిగిన
ఎన్.
డబ్ల్యు.
ఎం. ఐ
సమావేశ
దృశ్యాలు

